కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష..

- మూడు, ఐదు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా?
- 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్న బీఆర్ఎస్ కావాలో ఆలోచించుకోవాలి
- ఈసీకి లేఖ రాసి రైతుబంధు ఆపారు
- కాంగ్రెస్ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు
- త్వరలో ఎన్నికల ప్రచారానికి మధుసూదనాచారి..
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, పక్కన ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ సారయ్య, నాయకులు

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ) : 'రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష' అని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'రేవంత్‌రెడ్డి అమెరికా వెళ్లి తెలంగాణలో రైతులకు మూడు గంటల కరెంటు చాలు అంటాడు.. కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ ఐదు గంటల కరెంటు ఇస్తామంటాడు.. కర్ణాటక మోడల్ అమలు చేస్తామంటారు.. మూడు, ఐదు గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా? 24గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కావాలో ప్రజలే తేల్చుకోవాలని' గుర్తు చేశారు. తెలంగాణలో రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈసీకి లేఖ రాశారని, దీనిని బట్టి వారికి రైతులపై ఉన్న ప్రేమ అర్థమవుతుందన్నారు. గ్యారెంటీ, వారెంటీ లేని పార్టీ కాంగ్రెస్ అని, ఆ పార్టీలో ఎవరూ సీఎం అవుతారో గ్యారెంటీ లేదని, టిక్కెట్లను అంగట్లో సరుకులా అమ్ముకున్నోడు, నోట్ల కట్టలతో దొరికినోడు టీపీసీసీ చీఫ్ అధ్యక్షుడు కావడం ఆ పార్టీ పనితీరుకు నిదర్శనమన్నారు. గాంధీ భవన్‌కు తాళాలు వేసే పరిస్థితి వచ్చిందని, పార్టీని నడపలేని వాడు రాష్ట్రాన్ని ఏం నడుపుతాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ గారడీ మాటలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, లేకుంటే పథకాలు ఆగిపోతాయని, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కేసీఆర్ పాలనలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి దేశవిదేశాల నుంచి పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారని గుర్తు చేశారు. ప్రతి జిల్లా గ్రామస్థాయి నుంచి అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారిని కలిశామని, త్వరలోనే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. కేసీఆర్ పథకాలు దేశానికే దిక్సూచి అన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధిని కొనియాడుతున్నాయని, ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని అక్కడి ప్రజలు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, సీనియర్ నాయకుడు గులాం అప్జల్, ఆకుల మల్లేశ్‌గౌడ్, పింగిళి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామప్ప ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రామప్పలో సందే సందడి

వెంకటాపూర్, అక్టోబర్ 29: మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజరులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, MOHAMMED ISAQ, S/o. MOHAMMED YOUSUF, R/o. H.No. 2-4-709, Ramnagar, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S, India have Changed my name to MOHAMMAD ISHAQUE and solemnly declare.
NTW-00

WANTED

jobs Apply Now!

★శ్రీ విజయలక్ష్మి వెజ్ - నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

దండిగా ధాన్యం..

- రైతన్నలకు అండగా ప్రభుత్వం
- నాలుగేళ్లలో 8.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ములుగు జిల్లాలో 30వేల మంది రైతులకు రూ.1,633కోట్ల చెల్లింపులు
- ఈ ఏడాది వడ్ల కొనుగోలుకు ఏర్పాట్లు
- 1.90లక్షల టన్నుల సేకరణే లక్ష్యం
- నవంబర్ మొదటి వారంలో 155 కేంద్రాలు ప్రారంభం..

ములుగు, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ): వ్యవసాయ ఆధారిత ములుగు జిల్లాలో తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమం కోసం సర్కారు చేపట్టిన చర్యలతో దండిగా వరి ధాన్యాన్ని పండించారు. ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరతో 2019 నుంచి ఇప్పటి వరకు 8 విడుతలుగా రైతుల నుంచి 8,53,210.59 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రూ. 1,632, 87,89,941ను వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ వానకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులు నిర్ణయించడంతో జిల్లాలోని 9 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. పంట చేతికి వచ్చిన ప్రాంతాల్లో నవంబర్ మొదటి వారంలో కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో అధికారులు సమాయత్తం అవుతున్నారు. ప్రతి కేంద్రం వద్ద అన్నదాతకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 'ఏ' గ్రేడ్ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2060, సాధారణ రకానికి రూ.2040 చొప్పున మద్దతు ధరను ప్రకటించింది. ఆయా గ్రామాల్లో ఏఈవోల సహాయంతో రైతుల వివరాలను సేకరించి అందుకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయనున్నారు.

ధాన్యం గొలుసులతో వరి పంట

నవంబర్ మొదటి వారంలో ప్రారంభం

పౌర సరఫరాల శాఖ ఆదేశాలను అమలు చేస్తూ కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లఉ పూర్తి చేసి నవంబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. ఇప్పటికే యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి అనుమతుల కోసం ఉన్నతాధికారుల వద్దకు పంపించాం. రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం. నాట్లు ఆలస్యంగా వేసినందున ఆలస్యంగా పంట చేతికి వచ్చే అవకాశమున్నది. వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రణాళికా ప్రకారం కేంద్రాలను దిగ్విజయంగా నడిపిస్తాం. రైతులు సైతం ఇందుకు సహకరించాలి. దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలి.

–పీ రాములు, పౌరసరఫరాలశాఖ మేనేజర్, ములుగు జిల్లా

సీజన్	రైతుల సంఖ్య	సేకరించిన ధాన్యం మెట్రిక్ టన్నుల్లో	చెల్లించిన రూపాయలు
2019 వానకాలం	28,258	16,51,67.627	రూ. 30,00,507044
2019 యాసంగి	18,065	10,51,77.920	రూ.192,54,92,232
2020 వానకాలం	21,231	11,01,53.280	రూ. 206,99,05,440
2020 యాసంగి	1,632	10,04,04.080	రూ. 189,42,74,449
2021 వానకాలం	21,168	14,04,73.280	రూ. 273,07,96,656
2021 యాసంగి	5,195	34,21,8.840	రూ. 67,05,03,816
2022 వానకాలం	16,665	12,96,98.920	రూ. 265,10,27,576
2022 యాసంగి	9,556	6,79,16.640	రూ. 138,62,87,728
		8,53,210.59	రూ. 1632,87,89,941

1.90లక్షల టన్నుల సేకరణే లక్ష్యం

జిల్లాలో సాగునీటి సౌలభ్యం అధికంగా ఉండడంతో ఈ ఏడాది కూడా రైతులు అధికంగా వరి సాగు చేశారు. సుమారు 55వేల ఎకరాల విస్తీర్ణంలో సాగును చేపట్టగా 1.90లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు జిల్లాలో 155 వకొనుగోలు కేంద్రాలను ఐకేపీ, ఉద్యాన శాఖ, పీఏసీఎస్, ఐటీడీఏల ద్వారా ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 96, ఐటీడీఏ ఆధ్వర్యంలోని జీసీసీ ద్వారా 23, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలు నడిపించే 34 ఐకేపీ కొనుగోలు కేంద్రాలతో పాటు ఉద్యాన శాఖ ద్వారా మరో 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. 30లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా, 10లక్షల బ్యాగులను అధికారులు సిద్ధంగా ఉంచారు. ధాన్యం నాణ్యత పరిశీలన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే అప్పగిస్తూ, ఇబ్బందులుంటే బాధ్యత వహించేలా చర్యలు చేపట్టింది.

బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు

- కాంగ్రెస్ నాయకులు బలవంతంగా కండువాలు కప్పి తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి

పలిమెల, అక్టోబర్ 29: కాంగ్రెస్ నాయకులు బలవంతంగా కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు ప్రకటించుకుంటున్నాని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచులు మండిపడ్డారు. ఆదివారం కామన్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే తమ్ముడు శ్రీనుబాబు ప్రచారంలో భాగంగా కమాన్‌పల్లి వచ్చి మా ఇండ్లలోకి చొరబడి బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పారని తెలిపారు. దీంతో మేము వెంటనే బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, సర్పంచులు ఆలం సత్యనారాయణ, రేగా నరేశ్, పార్టీ నాయకులు మడే సత్యనారాయణకు ఫోన్ చేసి బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుతోనే మా గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే పోడు పట్టాలు, గిరివికాస్‌తో బోర్లు, వాటికి కరెంట్ లైన్లు వచ్చాయన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో వాసం సమ్మయ్య, వాసం సుధాకర్, వాసం బక్కయ్య, కుర్సం బాపు, మల్లేశ్, రాములు ఉన్నారు. కార్యక్రమంలో మట్టి సత్యం, జనగామ సురేశ్, కుమ్మరి తిరుపతి, పోచమల్లు, మధు పాల్గొన్నారు.

కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి